# ★ జారిన తెర ★

ముక్తై, మాట్లాడకుండా వుండిపోయాడు ఏవేవో భయంకరాలోచనలు రూపాలు ధరించి తనముందు కనిపిస్తున్నట్లనిపించింది. "వేళలారా ఈ పెళ్లి వెడగొడవా మని చూశాడు విడవకొలయా! ఓదవ బుద్ధులా," అన్న స్వరం తన మామయ్యదే అని విశ్వం గ్రహించేసరికి అతని మొహం వెల్లబడిపోయింది. పెళ్లినిర్విఘ్నంగా జరిగి పోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నై. తను విన్నదే సత్యం నిజం అని తెలుసుండీ కూడా ఆ విషయం చాలా తేలికగా గాలికి విడిచిపెట్టి ఇటు ఆడపెళ్లివారూ అటు మొగపెళ్లివారూ కలిసి తననే నిందిస్తున్నట్టు గ్రహించిన విశ్వం హృదయంలో విచారం అంకురించి కన్నీటిబొట్టై కిందకు జారింది.

భర్త ముఖమూ కళ్ళూ చూసి అతని మానసిక సంక్షోభం గ్రహించిన జానకి విచార పూర్వకంగా జాలిగా చూసింది. ఏవేవో తర్జనభర్జనలూ తర్క వితర్కాలూ వారిద్దరి మధ్య జరిగాయి. కోపంతో విశ్వం జానకిని కొట్టడం జరిగింది చారికలుకట్టిన ముఖంతో విశ్వం మాత్రం మళ్ళీ జానకి చెవిలో గుసగుసధ్వనితో ఏదో మాట చెప్పి నేతిసంచీతో స్టేషన్ దగ్గిరికి వెళ్ళిపోయాడు వెళ్లిపోతూంటే అతని ప్రయాణం వెనుకగల చరిత్ర తెలుసుకోవడానికి ప్రయత్నించే మనిషి, గాని అతన్ని వారించే వ్యక్తి గాని ఆ వెయ్యిమంది పెళ్ళివారిలో కనిపించలేదు. జానకిమాత్రం ఒంటిగా నీళ్ళు నిండిన కళ్ళతో జాలిగా చేలగట్లమ్మట వెళ్ళిపోయే భర్తని చూస్తూ బరువుగా దీర్ఘమైన నిట్టూర్పు విడిచింది

థర్డ్ క్లాస్ బుకింగ్ ఆఫీసుదగ్గిరికి విశ్వం వెళ్ళి జేబులో చెయ్యి పెట్టాడు అతని తల ఒకసారి గిర్రున తిరిగింది. ముఖంమీద చెమటలు పోశాయి పుట్టినప్పట్నించి ఇప్పటి వరకూ స్మృతికి తెచ్చుకోగలిగిన సంఘటనలన్నీ అతని గుండెలో తళుక్కుమని మెరిసినై అప్రయత్నంగా అతని కాళ్ళు సెకండ్ క్లాస్ బుక్కింగ్ రూమ్దగ్గిరికి తీసికెళ్ళాయి ఒక టిక్కెట్టు కొని రైలు కొచ్చేంతర్వాత దాన్లో కూలబడి మౌనంగా తీరిగా కిటికీలోంచి ఆకాశంలోకి చూశాడు ఏనాడూ ప్రయాణం చెయ్యని విశ్వం ఆనాడు సెకండ్ క్లాసులో ప్రయాణం చేయడానికిగల కారణం చాలా అగాధమైనది. గడిచిన జీవితంలో తన కెదుర్కొన్న ఒక విషమసంఘటన విశ్వం గుర్తుకు తెచ్చుకున్నాడు ...

బండి బరువుగా కదిలింది అతని పెట్టెలో ఇంకో వ్యక్తిమాత్రం ఎక్కలేదు. అతనలా కళ్ళు తెరిచి శూన్యంగా చూస్తూ ఆలోచిస్తున్నాడు క్రమంగా పన్నెండు గంటలు కూడా భయంకరంగా ఒక పట్నంలో ఆగిన స్టేషను దగ్గిరిదాకా వినవచ్చింది. కోగు కూన్న విశ్వం వులికిపడ్డాడు 'ఈపాటికి వరలక్ష్మి వెళ్ళిపోవచ్చు!'

క్రమంగా అతను ఆకలిసంగతి మరిచి కలత నిద్రలో మునిగాడు.

విశ్వం తన బట్లలూరు వదిలి వుద్యోగం కోసం ఆ టౌన్కి వచ్చి కాలంగడుపుతున్నా కొత్తలో జాలవి. అప్పుడు జానకి కడుపుతో వుండడం చేత పుట్టింటికి పంపించేసి అతను ఒంటిగా ఒక గది అద్దెకు తీసుకుని వుండేవాడు కొన్ని నెలలు అతనలా వుద్యోగం చేశాడు ఆ ఒంటరిజీవితంలో తన గదిలో బిక్కు బిక్కుమంటూ కాచుని అప్పుడప్పుడు కిటికీ రెక్కలు తెరిచి ఆకాశం కేసీ, దానిమీద మెల్లి మెల్లిగా పెరిగేతే మబ్బులవేపూ, పిచ్చిగా చూస్తూంటే, అతని మనస్సు ఎక్కడెక్కడికో ప్రయాణం సాగించేది అతని మామగారు ముబ్బ

రామయ్యగారు వాళ్లవూర్లో బంగారం పండే ఎనభై ఎకరాల సుక్షేత్రమైన మాన్యం వ్యవసాయం చేసుకుంటూ, పెద్దమేడలో దర్జాగా కాలం గడుపుతూ, తన ఒక్క కూతురైన జానకిని మాణిక్యంలా చూసుకుంటూ ఒంటిమీద ఈగవాల నిచ్చేవాడు కాదు డబ్బున్న తండ్రిగారి ఇంట్లో వున్న జానకికి డబ్బు పంపే అవసరం అప్పుడు విశ్వానికి లేకపోయేది

విశ్వం స్వతహాగా పదిమందితోటీ కలుపుగోలుతనంగా వుండే మనిషి కాదు పుస్తకాలు గాని పేపర్లు గాని చదివే అలవాటు లేదు సినీమాలైనా తరుచుగా చూడడు అతను గొప్ప తెలివైనవాడు కూడా కాదు రెండు సంవత్సరాలు ఎలాగో ఓలాగ కష్టపడి స్కూలుఫైనలు పూర్తిచేసి అదృష్టవశాత్తూ ఆ వుద్యోగం సంపాయించాడు

ఓరోజున విశ్వం ఆఫీసునించి ఇంటికి తిరిగి వచ్చేస్తుంటే ఒక విచిత్రమైన అనుభవం కలిగింది హోటల్ జంక్షన్ దగ్గిర ఒక అమ్మాయి పడిపోయింది చుట్టూ జనం గుంపులు గుంపులుగా గుమికూడి నిలబడ్డారు విశ్వం కూడా ఆతృతతో ఆ గుంపులోకి వెళ్ళాడు. అక్కడ ఓ అమ్మాయి రోడ్డు మధ్య పడిపోయింది కాళ్ళూ చేతులూ తపతప కొట్టుకుంటోంది నోటివెంట నురగలు కారుతున్నాయి తెల్లగా మల్లెపువ్వులావున్న చీరకాస్తా పోయింది ఆమె అలా కాళ్లూ చేతులూ కొట్టుకుంటూంటే అవి కంకర రోడ్డుకి తగిలిరక్తం జాస్తి ప్రవహించింది.

ఒకడు పరుగు పరుగున పోలీస్ స్టేషన్కు వచ్చి పోలీసు ఇన్స్పెక్టరుతో: అయ్యా? మా ఆడది మూడు రోజుల నుంచి ఆత్మహత్య చేసుకుంటా నని బెదిరిస్తూంది. నిన్న రాత్రికి రాత్రి మాయమై పోయిందండి! నూతుల్లోనూ గోతుల్లోనూ కాస్త వెతికించండి బాబూ!

ఇ:- ఆమె గుర్తులు కొన్ని చెప్పు...

అ-: మూగదండీ.

కుమారి జ్ఞానరత్నం, నెల్లూరు.

అమృతమువంటి
అనంగప్రభాయాకృతి
సుందరమైన యౌవ్వనానికి ప్రకాశవంతమైన తేజస్సుకు ఉత్తమమైనది ధాతుపుష్టి గల్గజేయును వృద్ధిచేయును సంహీనత చెందిన నరములకు శక్తిని చతుర్గుణము చేయును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలవంటిది.
30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 6.
మదనమంజరి ఫార్మసీ
184, తైనాంపేట రోడ్డు, మద్రాసు.
విజయవాడ- శ్రీనివాస మెడికల్ స్టోర్సు పాతరోడ్డు
రాజమండ్రి ఈశ్వరదాస్ & కో మెయిన్ రోడ్డు
నెల్లూరు- ఆర్యన్ ఫార్మసీ- ట్రంకురోడ్డు.
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి

కుష్ఠు ★ బొల్లి
తగ్గిరా తెంపుమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

